

రాజ్యానికి కళ్లల్లో నీళ్లు తిరిగాయి! శాంతను చూడగానే. "ఏమిటే, శాంతా! అలా తయారయావ్? బాధగా అడిగింది శాంత నవ్వింది నిట్టనిలువుగా. "ఆ! ఆ ముందు ట్రెయిను దిగు. తరువాత చెబుతాను" శేకుంటే, నిన్నుకూడా నానుంచి దూరంచేసి మీనుకుపోతుంది కైలు (అంటూ చెయ్యందించింది శాంత.

ఒక చేత్తో సూటుకేసు, మరో చేత్తో శాంత చెయ్యి పుచ్చుకొని దిగింది రాజ్యం. రిక్షా కేరమాడి, లుద్దరూ రిక్షాలో కూర్చుని శాంత అడిగింది. "నా పుత్రరం చూసి మీ శ్రీవారా రేమనలేదు కదా"

"ఛ! ఆయన అలాంటివారు కాదే, శాంతా! మీకూ, నాకూ మధ్యనున్న స్నేహం నెలాంటిదో, ఎంతటిదో ఆయనకు తెలుసు నా హితులందరిలోనూ, మీకు ప్రథమస్థాన మిస్తానని తెల్సు. నేను, శాంత రమ్మనమని పుత్రరం లానిందంటే, 'అప్పకుండా వెళ్లు' కాని, తొండరలో సుటుకు వచ్చేయ్యి. శేకపోతే పిసెంటు పాపిసెంటు కల్లి పన్ను ఉక్కిరి, బిక్కిరి చేస్తారని" మాత్రం అన్నారు. కళ్లల్లో నీళ్లు పురుళ్లు వెరుగుతుంటే అంది రాజ్యం.

"నేనెంత అదృష్టవంతురాల్నే, రాజీ! నాకోసం ... నాకోసం, నిజమైన నిండు గుండెతో, అభిమానించే స్నేహితురాలు వున్నదంటే, నా మనస్సు ఆనందంతో గంతు లేస్తాంది, రాజీ!" శాంత కళ్లు నీళ్లతో నిండాయి.

"అవునుగాని, శాంతా! ఏరంజర్గింలో బస్సుకి ఎందుకిలా తయారయ్యావు నువ్వు? ఒంట్లో బాగా లేదా? శాంత చేతిని తన చేతిలోకి తీసుకుంది రాజ్యం.

"ఒంట్లోనేం, బాగా బాగుంది! మనస్సు మాత్రమే చికలంగా వుంది" పేలవంగా నవ్వింది శాంత.

"అదే ఎందుకో చెప్పమంటున్నాను"

"రాజీ, తినబోతూ రుచెందుకు? నాపాటికే చెప్పేయిస్తుంది? ప్రస్తుతం ఈ స్నేహితురాలి ప్రతుకేలావుందో తూద్దువుగాని! చూసి, నీకు నచ్చిన సలహా నాకు యిద్దువుగాని. అందుకే నిన్ను పిలిపించాను!" తుదీ, మొదలు లేకుండా అంది శాంత.

రక్షా ఆగిల్లు చేరింది. "దిగు" అంది శాంత, తను దిగి. ఆయిల్లు రాజ్యానికేం క్రొత్తకాదు. శాంత పెళ్లయినాక, చూడడానికని వచ్చిందోసారి. ఆ తరువాత శాంత భర్త సరలోక యాత్రకి వెళ్లినప్పుడూ వచ్చింది.

లోపలి కడుగుపెడుతుంటే అడపిల్లలు ముగ్గురు, ముగ్గురో, పల్లురో మగపిల్లలు కన్పించారు హాల్లో. వాళ్లందరూ శాంత తమ్ముళ్లు, చెల్లెళ్లని రజ్యానికి తెలుసు. అయినా వాళ్లందరితోనూ రాజ్యానికి ఎక్కువ పరిచయం లేదు.

సరాసరి తన గదిలోకి తీసుకు వెళ్లింది, శాంత, రాజ్యాన్ని. రాజ్యం ఆయింట్లో కాలు పెడుతూనే ఏ విషయం గ్రహించింది. శాంత తమ్ముళ్లుగాని, చెల్లెళ్లుగాని శాంతను చూడగానే, ఆక్కని చూసినభావాలు వాళ్ల మొఖాలలో కన్పించలేదు. ఎవరినో చూసినట్టు చూసి, నిర్లిప్తతగా వూరుకున్నారు. దీని ఆసరాగా శాంత పరిస్థితిని వూహిద్దామన్నా, రాజ్యం వూహ కందలేదు.

"కూర్చో, రాజ్యం! కాఫీ పట్టుకొస్తాను" అంది శాంత.

"కాఫీ వద్దులే, శాంతా! మంచినీళ్లు కొంచెంయిస్తే చాలు!" చేతిలోని సూటుకేసు మంచంపై పెట్టి, తనూ కూర్చుకుంటూ అంది రాజ్యం.

అలాగనే అంటూ వంటింట్లో కెళ్లిగది శాంత తల్లి పాల్యుదగ్గర కూర్చుని వంట చేస్తూంది. పదినారు మజ్జిగ చేస్తూ అక్కడే వుంది. ఇద్దరూ కూడ లోపలికి వచ్చిన శాంతని వోమారు చూసి, మళ్లీ తమతమ పనిలో పడిపోయ్యారు.

'కొంచెం కాపీపెట్టివ్వమని' పదినగారి కడిగితే వినుక్కుంటుందేమోనని, తనే తయారు చేసి యిద్దామని, పాలు ఎక్కడ పెట్టారో నని శాంత నలుమూలలా చూసింది. చివరికి వోగిన్నెమాద మూతపేసి చూస్తుంటే, "ఏంకావాలి? అడగరాదూ?" అంటూ దిగ్గం తీసింది శాంత పదిన.

శాంత మాట్లాడలేదు. పాలు కనిపించలేదు.

"నిన్నే ఏం కావాలంటే చెప్పక, అగిన్నె లన్నీ వెతకడం, ఎందుకు." గట్టిగానే అంది శాంత పదిన.

"పాలున్నాయా." తప్పనిసరిగా అడిగింది శాంత.

"ఎందుకు?"

"కావాలి"

"వేడు"

"రెండు లీటర్ల పాలూ అయిపోయాయా

"అయిపోక ఏగేవాళ్లు పాతికమంది వచ్చుంటే రెండు లీటర్లు. ఎక్కడ చాలతాయి?" అంటూ మూతి, ముక్కు విరుచు కుంటూ ఉక్కుదనంతో వెళ్లిపోయింది శాంత పదిన.

అన్నీ వింటూ మాడ, శాంత తల్లి మాట్లాడలేదు.

శాంత మళ్లీ గదిలోకి వచ్చింది మంచినీళ్లు పుచ్చుకొని.

'రాజీ స్నానంచేసొస్తా?

అంతలోనే "కొంచెం అగ చెప్పాలే శాంత మంచంమీద పడుకుంది రాజ్యం శాంతా అంటూ పోల్చింది గట్టిగా పిలువువిని, గది గుమ్మంలోకి వచ్చింది శాంత.

శాంత అన్నయ్య ముఖం గంభీరంగా చేసుకొని, నిల్చున్నాడు.

'ఎందుకు పిలిచా నన్న ట్టు చూసింది శాంత.

"నువ్వు, శకుంతల తీరలకని డబ్బు అడిగితే లేదన్నావుట. ఎందుకు? దర్పంగా అడిగాడు శాంత అన్నగారు.

"అవును, లేదన్నాను మెల్లిగానే జవాబిచ్చింది శాంత.

"అదే, ఎందుకని అడుగుతున్నాను?" సంజాయిషీ చెప్పమన్నట్టుగా అడిగాడు.

"వంట డబ్బు యింకా వాచేతి కందలేదు. కైతు లివ్వలేదు" అంది శాంత.

"అవును. ఎలా లుస్తారు. అడముంత పెత్తనమయ్యా" నిర్లక్ష్యంగా అన్నాడు.

"అన్నయ్యా మితిమీరి మాట్లాడకు. ఏముండ పెత్తనమంటే ఏకొండుకు? పెద్ద మగవాడివి వున్నావుగా. పెళ్లానికి కట్టుకోడానికి తీరలుంటా కొనివ్వలేని నువ్వు, నన్ను అనవసిన పనిలేదు" కోపంగా అంది శాంత.

ఇంతలో శాంత తల్లి అందుకొని, "ఎందుకే, పెట్టరాత మగవాడిని పట్టుకొని మాటాలనడం? చిన్నవాడు, పెద్దా లేదూ? కొడుకుని పెదకేసు కొచ్చింది.

"అమ్మా! నీ కొడుకుని నేనే మనతంలేదు. చిన్నా, పెద్దా తారతమ్యం పూచే ఈ లుబ్బిన మనుష్యులు ఎప్పుడో బాగుపడి వుండేవారు. దయచేసి నువ్వు నాతో మాట్లాడకు. నీకు దణ్ణం పెడతాను. తన దురదృష్టానికి కుళ్లి, కుళ్లి ఏడుస్తున్న కూతురిని, ఎవరేమన్నా నిన్న నహించగల సహనం, వోర్పు భగవంతుడు నీకిచ్చాడు. అందుకు వాడి ని అనాలేగాని, నిన్ను కాదు! అంటూ గిరుక్కున వెనుదిరిగి వచ్చి, రాజ్యం ప్రక్క కూర్చుని, రెండు చేతుల్లో ముఖం దాచుకొని వెక్కి, వెక్కి ఏడ్వసాగింది శాంత.

జరిగిన దంతా విన్న రాజ్యం, అలా ఏడుస్తున్న శాంతని చూసి జాలిపడింది. దగ్గరకు తీసుకుంటూ, "శాంతా! ఏడ్వకే. ఎందుకంతగా బాధపడతావు? యిప్పటికి నీ పరిస్థితి తేలిపోలా కొంచెం గ్రహించగలిగాను. బాధపడకు.''శాంత చేతులని విడదీసి కంటి నీరు తుడిచింది రాజ్యం.

ఆ చెయ్యి అలా చెక్కిలి నాన్చుకుని, నిశ్శబ్దంగా ఎడ్చింది శాంత. శాంత గుండెల్లో పేరుకుపోయిన దుఃఖం కరగిపోవడానికి, కంటి నీరు కార్చడం తప్ప మరో సాధనం లేదని రాజ్యం చూస్తూ వూరుకుంది.

కొంచెంసేపయాక శాంత లేచి, దుఃఖం దిగమింగుకుంటూ. "రాజీ యీ యింట్లో నా కందరూ శత్రువులే నాతో ఎవరూ మాట్లాడరు. మాట్లాడితే పోట్లాటే. చూస్తున్నావుగా పదినకి వేరు వీరలు కొనివ్వలేదని, అన్నయ్య ఎలా మాట్లాడాడో. రాజీ, నీకు నిముగ చెయ్యడంలేదు కదా, నన్నూ, నా పరిస్థితిని చూస్తుంటే అనడిగింది.

"ఛ అదేమిటే! శాంతా క్రొత్తగా మాట్లాడుతున్నావు. అలానే అనుకునేవాణ్నయితే, ఆనలు రాకపో పోదునేమో, అలా చింతానా?'

"లేదులే, రాజ్యం! ప్రస్తుత పరిస్థితి నీకు చాలా మటుకు అవగాహన మయ్యింది కదా! మిగిలినది వేరు చెబుతాను. నువ్వేం చెయ్యమంటావో చెప్పు రాజీ!" అంది శాంత.

శాంతకి ఆపుకుందా మన్నా దుఃఖం ఆగడం లేదు. స్త్రీ సహజమైన అశ్రు ధారలు ఆమె నయనాల నుండి అవిరళ ధారగా ప్రవహించి పోతుంటే, ఏకధాటిగా అదుకొంది శాంత.

శాంత అలా గుండెల్లో బాధ కరిగేలా, కన్నీరు కారుస్తుంటే, రాజ్యం చూడలేక పోయింది. "శాంతా నువ్వు మానసికంగా చాలా గాయ పడ్డావు. దానితోనే నీలో తయారయావు. నిజమేనా?" రాజ్యం చెక్కిళ్లపై కన్నీటి ప్రవాహం పొంగి పొర్లింది.

"రాజీ ఈలోజ నాకెంత ఆనందంగా వుందో చెప్పలేను. నాకోసం ... నిజంగా నాకోసం కన్నీరువిడిచేవారుకు, ఒకర్నైనా పున్నా రన్న ఆనందం నన్ను నిలవనీయడంలేదు రాజీ. నీవాడో చిన్నప్పుడు ప్రక్క, ప్రక్క యిళ్లల్లో వున్నాం. స్కూలుపైనలు వరకూ కల్సి చదువుకున్నాం. అప్పటి మన స్నేహం, ఈనాటి వరకూ తెగిపోనేలేదు. ఈనాడు నువ్వు బాధ్యతగల పెద్ద డాక్టరువి. నేనో ఎందుకూ పనికిరాని మామూలు మనిషిని. అయినా, ఎప్పుడో చిన్నవాటి స్నేహితురాలి పలువన పట్టు వాడి. ఇంట్లో అందరు తింటున్న డబ్బు వాడి. అని నేనెప్పుడు అనలేదు. ఈరోజు నేనెవరికి అభ్యర్థిల్లేదు. నా డబ్బువుంది చాలు వాళ్లకి. ఆడబ్బు ఎలా వచ్చింది వాళ్ల కనవసరం. ఈరోజున చేయింట్లో ఎవరికీ, ఏమీ కాని దాన్ని రాజీ నిచరికి అక్కా, వాన్నలకి కూడ. కొడుకేమయినా అంటాడేమోనని భయపడడమే గాని, ఈ కూతురి ఆత్మఘోష వారికక్కర్లేదు. తెల్లెళ్లు, తమ్ముళ్లు, పదిన, అమ్మ, నాన్న అందరు నన్నెందుకో అపరాధిలా చూస్తారు. వాతో ఎవరూ మాట్లాడరు. అవసరమ్మీద పేరుపెట్టి కూడ నంబోధించరు. గోడతో మాట్లాడినట్టు మాట్లాడి అవసరం తీర్చుకొంటారు. డబ్బు అవసరమొస్తే ఆ క్షణాన యింట్లో అందరికీఆత్మీయురాలినే. అవసరం తీరగానే శత్రువులయిపోతాను. అదేమిటో నాకర్థంకాదు. ఎవరికి భోజనానికి కూడ పిలవరు. నేనే గ్రహించి వెళ్లి భోజనానికి కూర్చుంటాను. నేను పిల్లందరికి ఏమన్నకారం చేశానోతెలియదు అలా యింట్లో తల్లిదండ్రులు అతీ, తోడబుట్టిన వాళ్లకి అసహ్యం కగిలేవాకు నేనెందుకు బ్రతకాలి? " అంతవరకు అవేశంగా చెప్పిన శాంత హఠాత్తుగ చేతుల్లో ముఖం దాచుకొని ఏడ్వసాగింది.

రెండు నిముషాలు రాజ్యం మాట్లాడలేదు. ఆతర్వాత అంది. "శాంతా అనలు అనవర్థ తంతా నీలోనే వుంది " అంది.

దటుక్కున తల ఎత్తి చూసింది శాంత. "అనవర్థతా నాలోనా !."

"అవును, శాంతా తప్పంతా నీలోనే వుంది. లేకపోతే నీ ఆస్తి అంతా వాళ్ల కప్పగించి నువ్వెందుకిలా బాధపడడం. ఎంత తల్లి తండ్రు లైతే మాత్రం? నిన్నిరంతరా బాధిస్తుంటే చేతగాని దానిలా వూరుకుంటావా. యింట్లోంచి వాళ్లందరినీ వెళ్లి పొమ్మను " అనేశంగా అంది రాజ్యం.

"రాజీ!" ఆశ్చర్యంగా అంది శాంత. "యింట్లోంచి వాళ్లందరిని వెళ్లిపొమ్మని చెప్పనా. తరువాత వాళ్లిన్ని కష్టాలు పడతారో చూస్తూ వూరుకోనా?నాచేతకాదురాజీ.. నావల్లకాదు " శాంత తల గిరగిర త్రిప్పుతూ అంది.

స్త్రీకి రక్తసంబంధమీద భక్తి ఎక్కువ. అన్నా, తమ్ముళ్ల మీదకన్న, తల్లి, తండ్రుల మీద అభిమానం మెండు. వారు ఎంత అధికారపూర్వకంగా శాసించినా, ఎన్ని కష్ట పరిస్థితుల సృష్టించి, తన నందులో బురిక్కి చివ, అన్నిటిని శిరసావహించి, ఆమె వారి అపరాధిమావాలను పొందాలని అనుక్షణం ఆరాటపడుతుంటే గాని, వాళ్ల బాధపడడం. ఎంతమాత్రం సహించేదు. స్త్రీకి తను బాధ పడడంతప్ప, ఇతరులని బాధించడం తెలియదు, అటువంటి స్త్రీని గౌరవించలేని ఈ సంఘం మానవత్వం లేని రాక్షసుల నిలయం.

శాంత అన్నమాటలకు విన్నపోయి చూసింది రాజ్యం.

"అయితే, వింటేస్తావు? పిడబ్బు తింటూ నీకు నిలువ లుప్పకుండ, నిద్రిల్లా మానసికంగా చిత్రవధ చేస్తున్నవా ళ్లందరిని, కూలో పెట్టి పోషిస్తావా? కోసం అడిగింది రాజ్యం.

"క్రోధం తెచ్చుకోకు, రాజీ మనిల్లా పెళ్లి పెళ్లి చేసుకోవాలని? అన్ని కోసం — తల్లిదండ్రుల కోసం, వాళ్లన్నను పోషించడం కోసం. అటు వంటి దిన్నిటు వాళ్లని వదిలజారులోకి తోసి, లుచా యుల్లో జేరొక్కర్తనే కులుకుతూ కూర్చోనా? చెప్పు, రాజ్యం.

"నేను చెప్పేది, అదికాదు శాంతా నిన్నర్థం చేసుకోకుండ,నిన్నింతగా బాధపెట్టే వాళ్ల మీద నీ కెందుకింత దయా? నీ తర్వాత జీవితం ఎలా గడుస్తుంది? యిప్పుడే నిన్నింత నిరసనగా చూస్తున్నవాళ్లు, నిన్నాదుకుంటారని అనుకుంటున్నావా?"

"అందుకు కాదు, రాజీ నేను చెప్పే విషయం అర్థం చేసుకో. నా ఒక్కర్తె సౌఖ్యంకోసం, వారి నందరిని బికారులని చెయ్యనా. వాళ్ల కింక ఏ ఆధారము, దిక్కు లేదుకదా, రాజీ? అన్నయ్య యింక సంపాదించిపెట్టే ఆశలేదు. మిగిలినవాళ్లందరు చిన్నవాళ్లే. యింక వాళ్లెలా జీవిస్తారు రాజ్యం. వాళ్లక్కయ్య యింత ఆస్తి పెట్టుకొని, పెద్ద యింట్లో తిరుగుతుంటే, నా వాళ్లందరూ రోడ్డుమీద ముష్టెత్తుకుంటుంటే, లేక ఆకలికోసం దొంగలుగా మారి అడోగతిపాలవుతుంటే, చూస్తూ వూరుకోవడం నావల్లకాదు, రాజీ నావల్లకాదు " గొంతు జీరబోతుంటే అంది శాంత.

స్త్రీ హృదయం అతి సున్నితమైనది. తన పరిచయస్తులు, ప్రేమపాత్రులు నిరాశ, నిస్పృహలతో ఆలమటించడం చూడలేదు. ప్రత్యేకించి తనవల్ల యితరుల జీవితాలు, ముఖ్యంగా అవి దగ్గరవాళ్లవిగాని, దూరపు వాళ్లవిగాని అధఃపతనం కావడం స్త్రీసహించదు.

"అదికాదు, శాంతా నిన్ను ద్వేషించే వాళ్ల మీద, నువ్వెందుకు జాలిపడాలి?"

శాంత నవ్వింది. ఆ నవ్వులో 'ఎంత పిచ్చి దానివి' అన్నభావం పొడసూపింది. "ఏమిటి, రాజ్యం నువ్వనేది. నన్ను ద్వేషించే వాళ్లని, నేను ద్వేషించాలని వున్నదా?"

శాంత సూటిగా అడిగిన ప్రశ్నకు రాజ్యం కలవరపడింది. తన సంకుచిత మనస్తత్వానికి, శాంత విశాల హృదయానికి సిగ్గుపడింది. అయినా, సిగ్గుపడడానికి గాని, సంకోచించ డానికిగాని అది సమయం కాదని తెల్సుకొని, "శాంతా నన్నపార్థం చేసుకొంటున్నావు! మీవాళ్లందరిని బికారుల్లా తయారు చేయమని నేను చెప్పడంలేదు. కాని, నీ సుఖ, సౌఖ్యాలు నువ్వు చూసుకోకపోతే 'ఎవరు చూస్తారు చెప్పు శాంతా! నేనొక్కమాట చెబుతాను వినాలావా? శాంత చెయ్య తన చేతిలోకి తీసుకొని మెల్లగా అంది రాజ్యం.

"చెప్పు రాజీ నాయిా నమస్కృతి సరిస్కార మార్గ చేపితే చెబుతానే నిన్ను రక్షించాను. చెప్పు. నువ్వు చెప్పదలచుకున్నదేదో

"శాంతా నువ్వు కోసం తెచ్చుకోకు. మీ అమ్మ, నాన్న వాళ్లకి, మీ తెల్లెళ్లని, తమ్ముళ్లని పోషించాలని నేనే మనడంలేదు. కాని, ఒక్కసారి యదార్థం ఆలోచించు. పిల్లందరు నీ నీడలో పెరిగి పెద్దవారవుతారు. తమ్ముళ్లు ఉద్యోగాలకి, చెల్లెళ్లు పెళ్లిళ్లయి అందరు ఎవరిదారిని వాళ్లు వెళ్లిపోతారు. మీ అమ్మ, నాన్నగారు వృద్ధులు. వారికే ఒకరి అవసరం వుంది. యింక మీ అన్నయ్య నిస్పేహితుడంగానే రాజీ!" అంటూ చేతిలో మాటుకేసుతో గబగబ "వెళ్లొస్తానండీ!" అంటూ శాంత నమస్కరించింది రాజ్యం.

శాంతని కల్పుకొన్నరాజ్యం, ఆమె కళ్లల్లోకి చూసింది సూటిగా. శాంత కళ్లల్లో తళ, తళలాడుతూ నిల్చిన అశ్రుబిందువులు రాజ్యాన్ని విస్మయంలో ముంచాయి.

ఎంతయినా ఆమె స్త్రీ. తనవాళ్లతో, ముఖ్యంగా కన్నవాళ్లతో అనుబంధం తెంచుకోవలసి వచ్చినప్పుడు ఆస్త్రీ పొందే ఆవేదనకు అంతులేదు. అయినా, తనవారి క్షేమం కోరి, శుభ మాసించి వారికి దూరంగా తొలగే స్త్రీ ఆనంద బాష్పాలు కారుస్తుందేగాని, దుఃఖంతో కాదు. శాంత స్త్రీ. ఆ స్త్రీ నయనాలలో నిలిచిన అశ్రుబిందువులు ఆనంద బాష్పాలనే విషయం చాలాసేపటికి గాని, రాజ్యం స్త్రీ హృదయం అర్థం చేసుకోలేక పోయింది.

స్వీకారం

విచిత్ర ప్రపంచం

పుటలు 94 వెల రు 2-
రచయిత రావూరిభరద్వాజ
ప్రచురణ బాలాజీ గ్రంథమాల,
విజయనగర్‌కాలనీ, హైదరాబాద్- 28

విజయ ఢంకా

పుటలు 164 వెల 0- 50
రచయిత, ప్రచురణకర్త గొట్టిపర్వుక్కుల
కృష్ణమూర్తి, గద్వాల.

సంఘం చెక్కిన శిల్పం

పుటలు 112 వెల 2- 50
రచయిత శ. యు. వి. టి. రావు
ప్రచురణ అరుణా పబ్లిషింగ్‌హౌస్
మ్యూజియంరోడ్, గవర్నరుపేట, విజయవాడ 2
(కవిత సంకలనం)

ప్రత్యూష

పుటలు 56 వెల 1- 50
రచయితలు వెల్లట్ల వెంకటేశ్వరరావు
శ. వి.సి.వి. వరసింహావు, టి. రామారావ్
ప్రతులకు ప్రత్యూష పబ్లికేషన్స్,
124, జి.వి.సి.మాడ్‌స్ట్రీట్, తిరుపతి.

వివిధ రచయితల వ్యాసాలు

ప్రతులకు సమూహకార్య
సాహిత్యసమితి, తిరుపతి.

ఆశల జ్యోతులు వెలిగేనా -యం. వి. నరిని

విశ్వనాథ వాఙ్మయం

నవ పేజీ తరవాయి

వృక్షంలో అది పరమలోకోత్తరంగా ఉంది. సీతాదేవిని అక్కడదూడాలి మనం. సంస్కృతాంధ్ర మహాకవుల కావ్యశిల్ప మర్యాదలకు మరి అన్నినుమ్ మర్యాదలను తానుజోడించి విశ్వనాథ కల్పవృక్షాన్ని రచించాడు. కల్పవృక్షంలో ఉన్న శిల్పమంతా సుందరకాండలో ఉంది. అందుకు చెబుతున్నాను.

ఇదంతా మీకెందుకు చెబుతున్నా నంటే మా లాంటివాళ్లు పెద్దవాళ్లైపోయినవారు.ఇక మేము కూచోలేము. వ్రాయలేము. మీరు ఇంకా చిన్నవాళ్లు. కష్టపడి పనిచేయగలరు. కల్పవృక్షాన్ని మీరు ఆశ్రయించుకొని ఉండి తత్వలరసాలను మన తెలుగువాళ్లకు చూపాలియ్యాలని కోరుతున్నాను. అప్పుడప్పుడు నాకో కల్పవృక్షంలోని నాకున్నురిందిన పిలిపులు వ్యాసాలుగా వ్రాసి , ప్రకటిద్దామా అన్నంత ఆవేశం వస్తుంది. పెద్దవాణ్ణి కావటంవల్ల అదిక్రియా రూపానికి రావటంలేదు. మీరు ఆలాకాదు. క్రియారూపాన పరివిణమింప జేయగలరు. నాకు తెలుసు.

విశ్వనాథ వ్రాసినవి, ఆయనను గురించి ఇతరులు వ్రాసినవి ప్రతురింత బడినంత వరకు మీరు సేకరించి వాఙ్మయములుగా ప్రచురించే అవకాశాన్ని కల్పించుకోండి. అదివాఙ్మయం. పట్టి బిల్డియాగ్రఫీ తయారుచేసినంతమాత్రాననరిపోదుఆఆర్టికల్ మనకు అందుబాటులో ఉండాలి.అదిముఖ్యం.

నిజమే — నాకూవచ్చి మీ ప్రాజెక్టువెరుకు చూడాలనివుంది. మరొకసారి అవకాశం చూచుకొనివస్తాను. ఈ కృషిలో మీకు వెనుకడుగంటూ ఉండదు. రావురాజాగారు న్నారు మీకుభయమేమిటి? సత్కార్యానికి లక్ష్మి నమకూడి వస్తాయండీ. ఇంతకంటే సత్కార్యం వేముంటుంది? ఏమీ ఫరవా లేదు. కృషిలోపంచేయవద్దు.

అవును. విశ్వనాథవారి కావకళ్లణం నాకుతెలుసు. మీకుచెప్పినట్టే ఆయనతో గూడా అన్నట్టే ఉన్నాను.

ఆయన ఒక్కడు. ఇంతమంది ఆంధ్ర భాషా భాషియులకు కల్పవృక్షమును తెచ్చి పెరటిలో నాటినాడే. ఆయనకు మనమెంతగా బుణపడి ఉన్నామో ఆలోచించండి. ఆయనకు మనమేమీ చేయనక్కరలేదు. మనకు మనం చేసుకుంటేచాలు. మీరుచేపట్టిన విశ్వనాథ వాఙ్మయజీవిత పరిశోధన కార్యక్రమం అదే. మీకు అందరూ సహకరించటమన్నా అదే. మీరూ మీ మిత్రులు సుప్రసన్నా కార్యులుగాకూడా ఈ కార్యక్రమాన్ని తీరవేరు స్తారులెండి.

మా ఆశీర్వదనాలకేమి? అని చెప్పుతూ మీతోటే ఉంటుంది.

ఆరు నెలల బాలికకు పౌష్టికాహారం ఆమూల్ నాకి నుంచి ఒక ముఖ్య ఆహారం

బాలఅమూల్

పాపల మొదటి ఘన ఆహారం
సులువుగా జీర్ణం అగు అధిక ప్రోటీన్‌తో

మెదడు మరియు శరీరముల సంపూర్ణమైన పెరుగుదల కోసం